రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొంతమేరకు ధాన్యం తడిచి కొంతమేరకు రంగు మారాయని వాటిని సైతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సంధ్యారాణి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం ఉదయం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చంద్రబాబు పాలనతోనే సాధ్యపడుతుందన్నారు.గత ప్రభుత్వం లా కాకుండా ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నా మన్నారు. మన్యం జిల్లాలో 1.85 లక్షల ఎకరాలలో వరిపంట పండిస్తున్నారన్నారు.4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు.సొంత అవసరాలకి వినియోగించుకోగా 3.30 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు సాధ్యపడుతుందన్నారు.గత ఏడాది 2.25 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేశామని ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తేమశాతం 13-17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. సాధారణ రకం

ధాన్యం క్వింటాకి 2369రూపాయలు, గ్రేడ్ ఏ రకము 2389 రూపాయలకి కొనుగోలు చేస్తున్నా మన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు.ఒకవేళ రైతులు వాటిని స్వయంగా సమకూర్చుకుంటే అందుకు అయిన ఖర్చులను ప్రభుత్వమే రైతులకి తిరిగి చెల్లిస్తుందన్నారు. గోనె సంచులు సరఫరా చేస్తున్నామన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల గోనెలను రైతు సేవా కేంద్రాల దగ్గర సిద్ధంగా ఉంచామన్నారు. లేబర్ ఛార్జీలు భారం కూడా ప్రభుత్వానిదేనన్నారు. ధాన్యాన్ని వాహనం లో లోడ్ చేసిన తర్వాత కల్లం నుండి రైతులు కోరిన మిల్లుకు చేర్చే వరకు దూరం ఎంతైనా రవాణా ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. గోనె సంచికి (40కేజీలు) రూ 4.74, హమాలీ ఛార్జీలు క్వింటాకి రూ.22 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏమైన సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫిర్యాదు చేయండన్నారు. జిల్లాలో 180 కేంద్రాలలో రేపటినుండి ధాన్యం కొనుగోలు చేపట్టను న్నామని తెలిపారు. రైతులు ఎరువుల వినియోగం తగ్గించాలని, మోతాదుకు మించకుండా మితంగా వాడాలని, అధికంగా ఎరువులు వాడకం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ భవనానికి రంగులు మార్చండని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి,సబ్ కలెక్టర్ వైశాలి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి,వ్యవసాయ శాఖ ఎడి సత్యవతి, ఎఓ శిరీష, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, సాలూరు మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, మక్కువ, పాచిపెంట మండలాల అధ్యక్షులు గుళ్ళవేణు, యుగంధర్, నాయకులు కరిబుగత భాస్కర్, మత్సశ్యాం, అప్పికొండ రమాదేవి పాల్గొన్నారు.

క్రీడాకారులకు పీఓ అభినందనలు

విశాలాంధ్ర- సీతంపేట : జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీతంపేట ఐటిడిఏకు చెందిన బాల, బాలికలు అన్ని విభాగాల్లో ఓవరాల్ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మరియు శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ అభినందించారు. అదే విధంగా ఐటిడిఏ ఏపీవో, వెంకట గణేష్,, డిడి, అన్న దొర, డిప్యూటీ డిఈవోలు,జి. రామ్మోహన్, క్రీడాకారులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్, ఇతర పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా జరిగిన ముడుపుల పూజలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గురు వారం నాడు ముడు పుల పూజలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాలనుండి వేకువజామునుండే తరలివచ్చిన భక్తులతో, అయ్యప్ప స్వాములతో, శివ స్వాములతో ఆలయం కిటకిటలాడినది. కార్తీక మాసం కావడంతో భక్తుల తాకిడి గణనీయంగా పెరిగింది. పాతభక్తులతో పాటు కొత్తగా భక్తులు ముడుపులను కట్టినట్లు అ ఆలయప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసా చార్యులు, రామానుజా చార్యులు, టీటీడీ పారాయణకర్త కె.శ్రీనివాసరావులు తెలిపారు. ముడుపులు పూజలకు దూర ప్రాంతాల నుండి ఎక్కువ మంది వస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసా చార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ఉదయం నుండి రాత్రి భక్తులు ముడుపుల పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారికి పెద్ద ఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిలతోపాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులతో పాటు కె.మురారి, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్, మనోజ్, శ్రీకర్ ఆచార్యులు తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందాలని కమిటీ సభ్యులు సూచించారు. మండలంలోని పుట్టూరు-1 అంగన్వాడి కేంద్రాన్ని హెచ్‌యుబి కింద గుర్తించి, కేంద్రంలో మౌలిక సదుపాయాలతో పాటు చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన ఆట వస్తువులు మానసిక ఆనందం కోసం చిత్రాలు తదితర వాటిని సూపర్వైజర్ బంగారమ్మతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ వారి యొక్క మానసిక స్థితిగతులు ఎలా ఉన్నాయి, పౌష్టికాహారం ఏ విధంగా అందుతుంది అన్నదానిపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాలు మరింత పటిష్టంగా పనిచేయాలని అప్పుడే చిన్నారుల్లో రక్తహీనత లేకపోవడంతో పాటు, మానసిక ఎదుగుదల పెరుగుతుందని సూచించారు. ప్రతి చిన్నారి క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేటట్లు వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.

ప్రభుత్వంపై నమ్మకంతో భారీగా చేరికలు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రభుత్వానికి మరింత అండగా నిలవాలన్న ఉద్దేశంతో పార్టీలో చేరడం ఎంతో హర్షించదగ్గ విషయం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని గోపాలపురం అడ్డాప్సీల గ్రామానికి చెందిన సుమారు 150 కుటుంబాల ప్రజలు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పసుపు కండువా జరుపు కున్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు బోను చంద్రమౌళి ఆధ్వర్యంలో పార్టీలో నూతనంగా చేరిన వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతూ స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతులు మీదుగా పసుపు కండువా వేశారు. ప్రభుత్వానికి అండగా నిలిచి గ్రామాలనుప్రభుత్వంపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి వారికి సముచిత గౌరవం దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే కాలమంతా కూటమి ప్రభుత్వాన్ని దేనిని, గ్రామాలలో విభేదాలు మరిచి అందరూ ఐక్యమత్యంగా కూటమి ప్రభుత్వానికి మద్దతునిచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, అలాగే క్రమశిక్షణకు మారుపేరైన టిడిపి పార్టీలో చేరి మంచి కార్యకర్తలుగా పేరు గడించుకుని నాయకులుగా ఎదగాలని ఆయన కోరారు. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుందని, పదవుల కన్నా గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని పనిచేస్తే గ్రామస్తుల దృష్టిలో మంచి పేరు సంపాదించుకొని తద్వారా పార్టీని పటిష్ట పరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

సీతంపేట పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు

విశాలాంధ్ర- సీతంపేట : మండల పోలీస్ స్టేషన్ను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్‌వి.మాధవరెడ్డి, గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన్యంలో రహదారి ప్రమాదాలను నివారించాలని, సైబర్ క్రైమ్ పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి మోసాలకు గురి కాకుండా అరికట్టాలని తెలిపారు. ఏజెన్సీలో మాదకద్రవ్యాలును నియంత్రించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డి.ఎస్.పి ఎం రాంబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రసాదరావు, సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి శాఖ గ్రంధాలయం వారోత్సవాలు

విశాలాంధ్ర - కొమరాడ : నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది 14 నుండి 20 వరకు శాఖ గ్రంధాలయాలు జరుగుతాయని కొమరాడ శాఖ గ్రంధాలయం అధికారి ధర్మారావు మాట్లాడుతూ జాతీయ 58వ శాఖ గ్రంధాలయ వారోత్సవాలు భాగంగా మొదట రోజు పిల్లలతో ప్రారంభం కార్యక్రమం జరుగుతుందని రెండో రోజు పుస్తకాల ప్రదర్శన మూడో రోజు శాఖా గ్రంధాలయం ఉద్యమం ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథం పోతూరు నాగభూషణరావు వెంకటరామయ్య ఈయన గురించి పిల్లలకు వివరించడం జరుగుతుందలు నాలుగో రోజు కవికి సన్మానాలు సెమినార్లు సందేశాలు ఐదో రోజు విద్యార్థులకు విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖ పోటీలు ఆరవ రోజు మహిళాదినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు

పాఠశాల విద్యార్థుల కంటి చూపు పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - బెలగాం : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నేత్ర పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పాఠశాల విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జూలై నుండి నవంబర్ 30 వరకు జరగనున్న పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షలు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వున్న 1012 ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గాను 945 పాఠశాలల్లో సంయుక్త సంచాలకులు రాష్ట్ర అంధత్వ నివారణ సంస్థ, రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ డా సునీల్ కుమార్ నాయక్ సూచనలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ అధికారి డా. సూర్య కౌశిక్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలో పనిచేస్తున్న 15 టీం ల ద్వారా నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు పూర్తయినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. నగేష్ రెడ్డి తెలిపారు. మిగతా స్కూళ్ళలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నవంబర్ నెలాఖరుకు పూర్తి చేస్తామని ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 82,754 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసి 1983 మందికి దృష్టి దోషం వున్నట్లు గుర్తించినట్లు వీరందరికి ప్రభుత్వం త్వరలో ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే నేత్రాలకు సంబంధించి ఎటువంటి శస్త్ర చికిత్సలు అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు, దృష్టి దోషం వుండి కళ్లజోళ్ళు వాడుతున్న విద్యార్థులకు మరల నేత్ర పరీక్షలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. మెల్లకన్ను మరియు గాయాల వలన వచ్చే కేటరాక్ట్ శస్త్ర చికిత్సల కోసం పలు సూచనలు చేశారు. ఈ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రతీ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడుకి ప్రాథమిక దృష్టి దోషం ఎలా పరీక్షించి నేత్ర వైద్యుల దగ్గరికి పంపించుటకు 870 మందికి శిక్షణ ఇచ్చినట్లు, ఇంకా ఈ కార్యక్రమం నవంబరు నెల చివరి వరకు నిర్వహిస్తామని, అలాగే నవంబర్ నెలలో దృష్టి దోషం ఉన్న విద్యార్థు లందరికీ ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య అధికారులు కృష్ణారావు, శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరావు, ప్రసాదరావు, వేణుగోపాలరావు, నేత్ర వైద్య సహాయకులు రమేష్, సన్యాసమ్మ, స్వాతి, లక్ష్మణరావు జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

పేదలకు ఇల్లు నిర్మాణం సర్వే 30 వరకు పొడిగింపు

టీడీపీ మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు

విశాలాంధ్ర - జికె వీధి : మండలంలో 16 పంచాయతీల అన్ని మారుమూల గ్రామాల ఆదివాసి గిరిజన గ్రామీణ పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం పేదలకు గృహాలు ఇవ్వాలన్న సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారని, గృహాలు లేని పేద ప్రజలకు మరల రాష్ట్రంలో రెండవసారి మంజూరు చేయుటకు ఈనెల 30వ తేదీ వరకు సర్వే పొడిగించడం జరిగిందని జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ మంజూరైన గృహాలకు గృహ నిర్మాణ శాఖ అధికారులు బిల్లులు పెట్టేరని ఆయన అన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు స్పందించి ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. 2016, 17, 18 లో ఎన్టీఆర్ గృహాలు, గత వైసిపి పాలనలో ఇచ్చిన గ్రామీణ ఆవాస యోజన బిల్లులు బిల్లు లేక మూతపడి ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిందన్నారు. బిల్లులు లేక నిలిచిపోయిన గృహాలకు తిరిగి మరల లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొనేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. హౌసింగ్ పేరుతో దొంగల ముఠా తిరుగుతుందని ఇల్లులు ఇప్పిస్తామని, జియో టాకింగ్ చేయించాలని, మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల అధ్యక్షులు కొండలరావు విజ్ఞప్తి చేశారు. అలాగే సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అన్ని గ్రామాలకు వెళ్లి పూర్తి సర్వే చేయాలని ఆయన కోరారు.

ఎంఇఓగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం ఎంఇఓగా ఆర్.ఎల్.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎంఇఓ గా పని చేసిన కె. తాతబ్బాయి దొర ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే.ఆయన స్థానంలో రంపచోడవరంలో పనిచేస్తున్న ఎంఇఓ శ్రీనివాసరావును అధికారులు ఇక్కడ నియమించారు.ఈ సందర్భంగా ఎంఇఓ 2 జోగేశ్వరరావు, పలువురు ప్రధానో పాధ్యాయులు నూతన ఎంఇఓ ను సాదరంగా కలిశారు.

విదేశీ పర్యటనకు మండల ఉపాధ్యాయుడు ఎంపిక

విశాలాంధ్ర - హుకుంపేట : రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గంలో విప్ల వాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా విద్యార్థుల్ని ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి విదేశాలకు పంపి అక్కడ విద్యా విధానం బోధన నైపుణ్యాల వినియోగంపై అధ్య యనం చేయించాలని రాష్ట్ర ప్రభు త్వం భావిస్తుంది.జిల్లా నుంచి హుకుంపేట మండలం మత్యా పురం మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మోస్య సత్యారావు ఎంపికయ్యారు. ఆయన విద్యా ర్థులను తనదైన శైలిలో బోధిస్తూ వినూత్న పద్ధతిలో బోధించడం, ప్రవేశాలను పెంచడం ఏకలవ్య, ఎ పిఆర్ సీట్లు వచ్చేటట్లు తర్ఫీది ఇవ్వడం, వివిధ సేవలందించ డంతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఉపాధ్యాయుల దినోత్సవం రోజున అందుకున్నారు. ఈయన ఈనెల 27 నుంచి డిసెంబర్ 2 వరకు సింగపూర్ పర్యట నకు వెళ్తున్నట్లు మోస్య సత్యారావు తెలిపారు. పలువురు ఉపధ్యాయులు అభినందిస్తున్నారు.

బిర్షా ముండా సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జీకే వీధి : జనజాతియ గౌరవ దివాస్ ఈ నెల 16.వ తేదిన పాడేరులో జాతీయ జన జాతీయ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య వీరుడు గిరిజన యోధుడు భగవాన్ శ్రీ బీర్షా ముండా 150వ జయంతి పురస్కరించుకుని ఆ మహనీయుడు స్మారకార్ధంగా పాడేరు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు కాకూరి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒడిసా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ మాత శిశు సంరక్షణ మరియు గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి,రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎంవియన్ మాధవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హాజరు కానున్నారు. యావత్ భారతీయ ఆదివాసీ సమాజం గర్వించదగ్గ మన ప్రాంత గిరిజన ప్రజలకు ఆత్మగౌరవం ఇనుమడింపజేసే గొప్ప సంకల్పం కార్యక్రమన్నారు. ప్రతి ఒక్క గిరిజన యువతి యువకులు,ప్రజలు పార్టీ నాయకులు పాడేరులో జరిగేఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కూటమి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా వైసీ ప్రెసిడెంట్. కే వెంకటరమణ. బిజెపి ఎంపీటీసీ. రిమల రాజేశ్వరి. కళ్యాణ వనవాసి. జిల్లా సహ కన్వీనర్.ఏ సుభాషిణి మండల ప్రధాన కార్యదర్శి. చల్లంగి. అచ్యుత్. బి చిరంజీవి. కొయ్యం బాలరాజు, రిమల.పాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అరకు పార్లమెంటరీ కార్యదర్శిగా పాటి చలపతి నియమకం

విశాలాంధ్ర - ఎటపాక : అల్లూరి జిల్లా రంపచోడవరం లో గురువారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన నాయకులకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అరకు పార్లమెంటరీ కార్యదర్శి పాటి చలపతిని ఎన్నుకోన్నారు. ఆయనకి, సాలువాతో సన్మానించి పదవి బాధ్యతలను అప్పగించారు.ఎటపాక మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మొదలుకొని మండలంలో ఉన్నటువంటి నాయకులతోపాటు కలిసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషిచేసిన వ్యక్తి పాటి చలపతిని గుర్తించి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్‌లు పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పుడూ ఉన్నతమైన పదవులు దక్కుతాయని అన్నారు, కష్టపడిన వారిని గుర్తించి వారి సేవలకు మెచ్చుకొని అరకు పార్లమెంటరీ కార్యదర్శిగా పాటి చలపతిని నియమించమని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నలజాల శ్రీకాంత్, పాటి సంపత్, చేకూరు కొండ, కనితి మధు, లాయర్ రవితేజ, దొండపూడి రాంబాబు, శుక్ర నాయక్, నరసింహారావు, లంక అవినాష్, పాలడుగు నవీన్, ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్చక, పూజా విధానాలను తెలుసుకొని సద్వినియోగపరుచుకోవాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : భక్తులు అర్చక, పూజా విధానాలను తెలుసుకొని సద్వినియోగా పరుచుకోవాలని చిన్న జీయర్ స్వామి మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచార్యులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎవరో ఒక భక్తుడు భగవంతుని మీద ప్రేమతో ధూప, దీప నైవేద్యాదులు తమకు తెలిసిన మేరకు నిర్వహిస్తున్నాడు. తమ తీరిక సమయాలలో భజనలతో, కోలాటాలతో దైవానికి ప్రీతిని కలిగిస్తున్నారు భక్తులు. చిన్న చిన్న పల్లెటూరులో దేవాలయాలను నిర్మించుకున్న దేవాలయాల్లో పూజారులు లేక భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రజానీకానికి స్థానిక ప్రజలే అర్చక వృత్తిని నేర్చుకుని పూజలు చేసుకునే విధానం, మన పూజ మనం ఎలా చేసుకోవాలి అనేది నేర్పించడం కోసం చిన్న జీయర్ స్వామి వారు అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత మీ ఆలయాల్లో మీదే సంప్రదాయం బద్ధంగా నిరంతరాయంగా పూజలు నిర్వహించుకోవచ్చనీ, మండలంలోని వడ్డిగూడెం, రేఖ పల్లి విఆర్ పురం తదితర గ్రామాల్లో చిన్నచిన్న ఆలయాలను సందర్శించి అక్కడి ఆలయ కమిటీ వారిని వారికి చిన్న జీయర్ స్వామి వారు రోజు ఆరాధించే స్వామి వాళ్ళ చిత్రపటాన్ని మరియు పూజా సామాగ్రిని సమర్పించి శాలువాతో స్థానికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి మఠంకార్యదర్శ రంగారెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షురాలు కమలా రాజశేఖర్, సీతామాలక్ష్మి, సత్య, వరలక్ష్మి, స్థానిక ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని గసభ పంచాయితీ నువ్వాగుడ గ్రామంలో గురు వారం సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సునీత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్న అన్నారు. ఇప్పటికీ కంగారు సొల, గసభ గ్రామంలో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అన్ని గ్రామాలలో త్రాగునీరు, విద్యుత్ దీపాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ నిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రావిటీ ద్వారా,బోర్వెల్ ద్వారా త్రాగునీరు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, పంచాయతీ వార్డు సభ్యులు సత్యనారాయణ, హరి, వైసిపి నాయకులు, సిపిఎం నాయకులు, పంచాయతీ సెక్రెటరీ జ్యోత్స్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సురక్షితపై సమగ్ర అవగాహన కార్యక్రమం : ఎస్ఐ వెంకటేష్

విశాలాంధ్ర - గంగవరం : గురువారం నాడు గంగవరం సీడీపీవో కార్యాలయానికి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి మాదకద్రవ్యాలు మరియు సైబర్ సురక్షితత పై సమగ్ర అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించాను. ఈ సెషన్‌లో గంజా అలవాటు యొక్క ప్రమాదాలను వివరించి, సమాజంలో మాదకద్రవ్యాల వాడకం బాధితులను గుర్తించడం ద్వారా వారికి సకాలంలో పునరావాసం అందించడం పై ప్రాధాన్యత ఇచ్చాను. అంగన్వాడీ కార్యకర్తలు మాదకద్రవ్యాల వాడకం నివారణలో ప్రధాన పాత్ర పోషించడం మరియు బాధితులకు పునరావాసం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం పై వారికి అవగాహన కలిగించాను. అలాగే, ఈ విషయంలో సహాయం మరియు మద్దతు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ఈగల్‌ను టాల్-ఫ్రీ నంబర్ 1972 ద్వారా సంప్రదించవచ్చని వారికి సూచించాను.అదనంగా, సోషల్ మీడియా సురక్షితత మరియు సైబర్ నేరాల నివారణ పై అవగాహన సెషన్లు నిర్వహించాను. ఈ సెషన్లలో సైబర్ ముప్పులను గుర్తించడం, వ్యక్తిగత డేటాను రక్షించుకోవడం మరియు సైబర్-సురక్షిత సమాజాన్ని పెంపొందించడం పై పాల్గొన్నవారికి వివరించాను. ప్రభుత్వ ప్రారంభించిన "సైబర్ టోల్ ఫ్రీ-1930" ప్రచారం పై ప్రత్యేక దృష్టి పెట్టాను, ఇది సమాజంలో అప్రమత్తత మరియు ఆన్లైన్ సురక్షితత పెంపొందించడానికి సహాయపడుతుంది. ఈ సమగ్ర విధానం ద్వారా ముందు వరుస కార్యకర్తలను సామర్థ్యవంతం చేయడం మరియు మాదకద్రవ్యాల వాడకం మరియు సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో సమాజం యొక్క ప్రయత్నాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది సిడిపిఓ సుచరిత, సూపర్వైజర్స్ కుమారి, చిన్నసీతా అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

బంకుపై చర్యలు ఏవీ..బంకు నిర్మాణం ఆగేనా..?

నిర్మాణం నిలిపివేయాలని విద్యార్థుల తల్లి దండ్రులు డిమాండ్

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలంలోని రామ్ గోపాల్ పురం పంచాయతీ లో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పక్కన నిర్మిస్తున్నా ఆయిల్ బంక్ చర్యలేవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బడి పక్కన ఆయిల్ బంక్ నిర్మాణం చేపట్టవద్దని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వేసుకుంటున్న బంక్ నిర్వహకుడు మాత్రం వారి మాటలు లెక్క చేయకుండా నిర్మాణ పనులు ముందుకు కొనసాగిస్తున్నే ఉన్నారు. పాఠశాలకు గోడ దగ్గర లో బంక్ నిర్మాణం చేపట్టవద్దని చెబుతున్న ఉండాలనీ నిబంధన ఉన్నా సదరు నిర్వాహకుడు గాలికి వదిలేసి నిర్మాణం చేపడుతున్నారని , పాఠశాల దగ్గర లో బంక్ ఉన్నట్లయితే వాటి నుండి వచ్చే ఇంధన నుండి వచ్చే వాయువు వలన ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని విద్యార్థులు తల్లి దండ్రులు వాపోతున్నారు. బంక్ నిర్మాణం చేపట్టకూడదని నిబంధనలు ఉన్నా

నిబంధనలు తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా బంక్ నిర్మాణం చేపడుతున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి బంక్ ను పాఠశాల వద్ద నుండి తొలగించాలనీ కోరుతున్నారు.

గిరిజన గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని శివారు గిరిజన పంచాయితీలో మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రక్రియ జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వైద్య రంగంలో పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమంగా కోటి సంతకాల సేకరణ శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే .ఇందులో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే జోగారావు నేతృత్వంలో మండలంలోని డీకే పట్నం పంచాయతీ పరిధిలో సంఘం దొర వలస గ్రామ రచ్చబండ వద్ద ప్రజల్ని చైతన్య పరుస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేయాలన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం పి పి పి విధానానికి శ్రీకారం చుట్టిందని ,ఇది ప్రజారోగ్యంతో వ్యాపారం చేయడమనని ఆరోపించారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన అనేక వాటిని ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. ఈ సంతకాలు సేకరణలో పార్టీ నాయకులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి అసలైన వారసులు ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్:తెలుగుదేశం పార్టీకి బలమైన పునాదులు కార్యకర్తలేనని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా చెక్కు చెదరకుండా ఎంతో ధైర్యంగా నిలబడిన ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీకి వారసుడైనని,రాబోయే తరాలకి కూడా నిజమైన వారసులు వారేనని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అర్బన్, రూరల్ బూత్, క్లస్టర్ నాయకుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. నియమితులైన కార్యకర్తల చేత ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్వయంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ పార్టీకే లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ టీడీపీకి ఉందని, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పార్టీ బలమైన శక్తిగా రూపుదిద్దుకొందని అన్నారు. కాలానుగుణంగా దేశకాల వ్యవస్థలను బట్టి మార్పులు చేసుకుంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఆధునిక కాలంలో యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తూ ఎన్నడూ లేని విధంగా వారికి పదవులు ఇవ్వడమే కాకుండా, సీనియర్ల ను గౌరవిస్తూ వారి సేవలను పార్టీకి వినియోగించుకుంటూ దూసుకుపోతుందని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ ధార్మానికత తోడై దేశంలోనే పార్టీని అగ్ర ప్రధాన నిలిపారని. ఒకప్పటి పార్టీ వేరు ప్రస్తుతం యువ నాయకుడు ఆలోచనలతో ముందుకు వెళుతున్న పార్టీ వేరు అని, ఇక్కడ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సరైన గౌరవం ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కనుక కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసి రాబోయే 20 సంవత్సరాలు అధికారంలో కొనసాగేలా కృషి చేయాలని, అందుకు అన్ని రకాల సహాయ సహకారాలు పార్టీ నుండి అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బోను చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, గుంప్రెడ్డి రవికుమార్ తో పాటుగా నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామాలలో పర్యటించిన ఐటీడిఏ అధికారి పీఓ బి.స్మరణ్ రాజ్

విశాలాంధ్ర -మారేడుమిల్లి:మారుమూల గ్రామాలకు రోడ్లు,లింకు రోడ్లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ప్రాంతాలలో మారుమూల గ్రామాలకు రోడ్లు, లింక్ రోడ్లు ఏర్పాటు చేయుటకు ప్రాజెక్ట్ అధికారి మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామపంచాయతీ పరిధిలో పాముల మామిడి, గుంప్రాతి, బూసిగొంది గ్రామాలను పర్యటించారు. ముందుగా పాములమామిడి జిపిఎస్ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విద్యార్థులకు అర్థమవుతున్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. పాముల మామిడి గ్రామం వరకు రోడ్డు సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయా గ్రామస్తుల సమస్యలు ప్రాజెక్ట్ అధికారి తెలుసుకున్నారు. మా గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి పక్కా భవనం ఏర్పాటు చేయాలని అలాగే పుల్లంగి జిసిసి డి ఆర్ డిపో నుండి రేషన్ తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామని మా గ్రామాలకు ఒక సబ్ డిపో ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారి వారికి గ్రామస్తులు విన్నవించడం జరిగింది వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గుంప్రాతి గ్రామంలో మహిళా సంఘాలతో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇంకా ఏమేమి ఏర్పాటు చేయాలో ప్రాజెక్ట్ అధికారి మహిళా సంఘాల ను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎప్పటికప్పుడు చెల్లించి తిరిగి రుణాలు తీసుకొని వివిధ రకాలైన వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని మీ మీ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ముందుగా ప్రాజెక్టు అధికారి వారికీ మహిళా సంఘాలు పూల మాలలతో, బుకేలతో స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు,డి ఈ చైతన్య,మాజీ సర్పంచ్ మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో పెరిగిన చలి

విశాలాంధ్ర హుకుంపేట :గత రెండు రోజుల నుంచి ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది. సాయంత్రం 4 గంటల నుండి ఉదయం 9 వరకు మంచువేసి చలి వేస్తుండ టంతో గిరిజనులు ఇంట్లో,బయట మంటలు వేసుకొని చలికాస్తున్నారు. మండలంలో గురువారం చలి తీవ్రత ఎక్కువ అవ్వడంతో కాళ్లు, చేతులు తిమ్మిర్లెక్కాయి. దీంతో చలిమంటలు వేసుకొని రక్షణ పొందుతున్నారు. రాత్రి10,11గంటల వరకు రోడ్డు మీద తిరిగే యువత చలిపులికి భయపడి ఇంట్లో వెళ్లి తలదాచుకుంటు న్నారు.

టీడీపీ ఉపాధ్యక్షులుగా 'మరిశెట్ల'

విశాలాంధ్ర -దేవీపట్నం: జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వర రావు (బుజ్జి)నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ ప్రకటన చేసింది. కొత్తగా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే శిరీషా ఆశీస్సులు తో మండల తెలుగుదేశం పార్టీ కి అధ్యక్షులుగా పనిచేశారు. గతంలో పార్టీ అనేక పార్టీ కొనసాగిన ఆయన పార్టీ తనను గుర్తించి ఈ పదవీ ఇచ్చిందని తెలిపారు. ఈ పదవీ తనకు వచ్చేలా చేసిన నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీషా కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానమిచ్చి గౌరవిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పదవీ దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రాబోయే స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం సాధించాలి

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం: తెలుగుదేశం పార్టీ బలోపేతము, రాబోయే స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎల్విన్ పేట కూడలిలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్విన్ పేట కూడలి నుండి బి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ ఎంతో నమ్మకంతో ప్రజాస్వామ్యబద్ధంగా కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. పార్టీ నమ్మకాన్ని ఒమ్ము చేయకండని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అప్పుడే ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే విజయం సాధించే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిపైన పసుపు జెండా ఎగిరేలా కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి గెలుపుకి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కెన మధుసూదన్ రావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ శేఖర్ పాత్రుడు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్, టి.ఎ.సి సభ్యులు నందివాడ కృష్ణబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మారదాన తవిటి నాయుడు, సీనియర్ నాయకులు నంగిరెడ్డి మధుసూదనరావు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, పొట్నూరు వెంకటనాయుడు, విజయంకుశం, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామమూర్తి నాయుడు, అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకటనాయుడు, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు వావిలపల్లి దివాకర్, ఎపిటిసి కోట సుమన్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె.వి.కొండయ్య, జోగి భుజంగరావు, మరదాన నారాయణ స్వామి నాయుడు, నాయకులు పాడి సుదర్శన్ రావు, సోములు మాస్టర్, బిడ్డికి తమ్మయ్య, దాసరి రామారావు, ఆరిక విప్లవ కుమార్, కిషోర్, కృష్ణమూర్తి నాయుడు, హైమావతి ఐదు మండలాలకు సంబంధించిన మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సతీష్

విశాలాంధ్ర-చింతపల్లి: జర్నలిస్ట్ లు వృత్తి నైపుణ్య ప్రత్యేక శిక్షణా తరగతులను గ్రామీణ ప్రాంత పాత్రికేయులందరూ సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీ ఆర్ మీడియా ఏ పీ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీలలో రెండు రోజుల పాటు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధిలో ఉన్న చింతపల్లి, జీ కే వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిపుణులైన ప్రొఫెసర్ లతో పాత్రికేయ వృత్తి పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించ బడునన్నారు. ఈ శిక్షణా తరగతులు గ్రామీణ ప్రాంత విలేకరులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయన్నారు. మారుతున్న పరిస్థితుల కారణంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న ఎన్నో ఒడిదుడుకులను అధిగమించేందుకు ఈ శిక్షణ తరగతులు తోడ్పడతాయన్నారు. ప్రతి పాత్రికేయుడు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రెస్ అకాడమీ ద్వారా ఇవ్వనున్న ధ్రువీకరణ పత్రాలను పొందాలని, సంఘాలతో సంబంధం లేకుండా పాత్రికేయులంతా ఒకే కుటుంబం గా ఈ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

చింతూరులో గ్రామసభ

విశాలాంధ్ర-చింతూరు:బిర్సా ముండా 150 వ జయంతి పురస్కరించుకొని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆదేశముల మేరకు చింతూరు పంచాయితి కార్యాలయంలో ఏపీవో తులసి గ్రామసభ ప్రారంభించారు. సర్పంచి కారం కన్నారావు అధ్యక్షతన గ్రామ సభఏర్పాటు చేయడమైనది. ఈ గ్రామ సభకు ముఖ్య అతిధిగా చింతూరు ఐటీడీఏ ఏపీవో తులసి హాజరై. ఆదికర్మ యోగి 5 సంవత్సరముల ప్రణాళిక గ్రామ పంచాయితీ ద్వారా తయారు చేశారు . ఆ జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకొని రావాలని గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ తీసుకొని ఆర్థికంగా బలపడాలని యువత ఖాళీగా ఉండకుండా ఏదో ఒక వృత్తిలో నైపుణ్య అభివృద్ధి సాధించాలని సూచించారు. చింతూరు ఎండిఓ శ్రీనివాస్ దొర ఆదికర్మయోగి విధి విధానాలను చేపట్టబోయే కార్యక్ర మా లను గ్రామ సభలో వివరించారు. ఈ గ్రామ సభకు సిడిపిఓ, మాజీ ఎంపీటీసి మేడే పల్లి సుధాకర్ బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య , జనసేన మండల అధ్యక్షులు మాడివి రాజు, బిజెపి మాజీ అధ్యక్షులు చిట్టిబాబు. పీసా కమిటి సభ్యులు కారం సాయిబాబా ఇతరులు హాజరయ్యారు.

విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ గురువారం పార్వతీపురంలోని టిఆర్ఎంఎం మునిసిపల్ గర్ల్స్ హైస్కూలు, అడబడి వీధి మునిసిపల్ ప్రైమరీ స్కూల్, సంకా వీధిలో గల జిల్లా పరిషత్ సంస్కృత పాఠశాల, గెంబలివారి వీధి మునిసిపల్ ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు అలాగే పార్వతీపురం పట్టణంలోని విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, దయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని మార్చి 13న శక్తి యాప్ లాంచ్ చేయడమైనదని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), మహిళా కానిస్టేబుళ్లు నిర్మల, పద్మ శక్తి టీం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం:ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం నాడు కొమరాడ మండలం పరశురాంపురం గ్రామానికి చెందిన అధికారి కృష్ణ, జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి గ్రామనికి చెందిన రెవల్లా తాతబాబు అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకొని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అధికారి కృష్ణ కి 1,05,196/- రూపాయలు, రెవల్లా తాతబాబు కి 1,13,735/- రూపాయల చెక్కులను గురువారం నాడు బాధితులకు అందజేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి మనసుకు నిదర్శనమని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టిడిపి పార్టీకి విధేయతగా ఉంటాలి

వంచుల గ్రామ కమిటీ అధ్యక్షులు అరడ గాబ్రియేల్

విశాలాంధ్ర- జీకే వీధి : పాడేరు నియోజవర్గం అబ్జర్వర్ బుద్ధ నాగ జగదీష్, జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు కేంద్రంలో పంచాయతీల గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వంచుల పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా అరడ గాబ్రియేల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేత కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర -చింతూరు :అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బాలికల ఆశ్రమ పాఠశాల , ఏపీ ఆర్ ఎస్ ఎర్రంపేట ,మోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,డొంకరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో మార్చి 2026 లో 10వ తరగతి పరీక్షలు జరిగే పరీక్ష కేంద్రాలను పాడేరు అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్ సందర్శించి పరీక్షా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు, అన్ని పరీక్షా కేంద్రాలలో ఉన్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు, పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయాలతో సమావేశమై ఈ సంవత్సరం మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాస్ కావడానికి ప్రత్యేక ప్రణాళికల ద్వారా తర్ఫీదునివ్వాలని ఆదేశించి ఉన్నారు,ఈ కార్యక్రమంలో చింతూరు మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు, కూనవరం మండల విద్యాశాఖ అధికారి టి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తలపడిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-మారేడుమిల్లి:గిరిజన వీరుడు స్వాతంత్ర సమరయోధుడు భిర్సాముండా జయంతి ఉత్సవముల సందర్భంగా ఐటిడిఏ ద్వారా రాష్ట్ర స్థాయి క్రీడలకు మారేడుమిల్లి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠాశాల విద్యార్థులు పాల్గొనటంతో పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేసారు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో లో వివిధ క్రీడాకారులతో తలపడి వాలీబాల్, జవెలిన్ త్రో లో రన్నర్ గా పి. బాలు రెడ్డి పి. భద్రరావు రెడ్డి విజయం సాధించి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు ,అందుకోవటం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బి. చిన్నబాబు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించటం ద్వారా వారియొక్క భవిష్యత్తు లో ఉత్తమ క్రీడాకారులగా మరియు చదువులో విజయాలు సాధించేందుకు దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు ప్రేరణ కలిగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ కోటేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది, పీడీ సుదర్శన్,పియిటి లచ్చిరెడ్డి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

బొడ్లపాడులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - వీరఘట్టం:పార్వతిపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామంలో సంజీవరక్ష ఫౌండేషన్ సౌజన్యంతో జనసేన జానీ ఆధ్వర్యంలో విజయ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ మెడికల్ క్యాంపు బొడ్లపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డా. సాయి శంకర్,వి. హరి కృష్ణ,ఫార్మసిస్ట్ యు.పార్వతి, స్టాఫ్ నర్స్ఏ. పద్మ రిసెప్షనిస్ట్. సాయచంద్ పి ఆర్ఓ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పాలకొండ ఈ సందర్భంగా డా. సాయి శంకర్ మాట్లాడుతూ మారుమూల బొడ్లపాడు గ్రామంలో మొట్టమొదటిసారి మా విజయ హాస్పిటల్ సిబ్బంది బృందం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించే కార్యక్రమం కల్పించిన జనసేన జానీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు మా హాస్పిటల్ తరుపున తెలియజేసుకుంటున్నాం ఈ క్యాంపు యొక్క ముఖ్య ఉదేశ్యం మారుమూల గ్రామ ప్రాంతంలో ఉండే యొక్క ప్రజలు నేరుగా టౌన్ మల్టీ పేషల్టీ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కోసం రావాలి అంటే కాస్త ఇబ్బందిగా ఉంటుంది కనుక మీమే స్వయంగా ప్రజలు వద్దకు వెళ్ళి బీపీ షుగర్ చెక్ చెయ్యడం జరిగింది వాటికి అవసరమైన మెడిసిన్ ఉచితంగా ఇవ్వడం జరిగింది ఇలాంటి కార్యక్రమం ప్రజలు చక్కగా ఉపయోగించుకునే అవకాశం వినియోగించుకోవాలని ఎలాంటి ఆప్రషన్ ఐనా మా హాస్పిటల్ వద్ద ఆరోగ్యశ్రీ తో ఉచిత ఆపరేషన్ చెయ్యడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బొడ్లపాడు కూటమి యువ నాయుకులు పొన్నాడ హరికృష్ణ వావిలపల్లి గోవిందా, అభిరామ్, పిన్నింటి గోవిందా నాయుడు,శివ, రమేష్, కిరణ్ మదన్, మనోజ్, గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేసిన టీడీపి అధ్యక్షులు

విశాలాంధ్ర -మక్కువ: మండలంలోని తూరుమామిడి గ్రామంలో 160 మంది పేదవారికి మండల టీడీపి అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు గురువారం దుస్తులు పంపిణీ చేశారు.గ్రామ మాజీ సర్పంచ్, వెంగలరాయసాగర్ ప్రాజెక్టు చైర్మన్ మత్స గోదావరి తన కుమారుని వివాహం సందర్భంగా పేదవారికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల టీడీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన గ్రామంలోని 160మంది పేదవారికి చీర, జాకెట్ తో పాటు మరికొన్ని బహుమతులు పంపిణీ చేశారు. కుమారుని వివాహం సందర్భంగా పేదవారికి వస్త్ర దానం చెయ్యడం గొప్ప విషయమని అయినా గోదావరి దంపతుల సేవాభావన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తురుమామిడి సర్పంచ్ రెడ్డి కృష్ణం నాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జాజుల బంధ పాఠశాల ప్రారంభం

దింషా నృత్యం తో అధికారులకు స్వాగతం పలికిన ఆదివాసీలు

డీఈవో, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలంలో మారుమూలల ఉన్న జాజుల బంధ గ్రామంలో కొత్త పాఠశాల ప్రారంభం కావడంతో ఆదివాసీలు దింసా నృత్యాలతో హోరెత్తించారు, చిన్నారులు చిందులేశారు. మండలంలోని మూలపేట పంచాయితీ జాజుల బంధ గ్రామంలో 30 ఆదివాసి కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల భవనం లేకపోవడంతో 2023-24 లో గ్రామస్తులే స్వయంగా షెడ్ నిర్మించుకున్నారు. మాతృభూమి అనే స్వచ్ఛంద సంస్థ 1,35,000 రూపాయలతో విద్యా సామాగ్రిని సమకూర్చారు. ఆ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. అన్నీ ఉన్న మాకు ఉపాధ్యాయుడు లేరంటూ కొన్నేళ్లు తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీంతో మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. వెంటనే జాజుల బంధ గ్రామానికి పాఠశాల మంజూరు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆదేశించింది. దీని ఫలితంగా గురువారం డీఈఓ బ్రహ్మాజీరావు, ఆల్టర్నేట్ స్కూల్ కోఆర్డినేటర్ కుర్మారావ్, ఎంఈఓ రాంబాబు, మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, మండల కోఆర్డినేటర్ కోటిలింగం పడాల్, పంచాయతీ కార్యదర్శి ఎస్ రవీంద్ర, తదితరులు ఈ పాఠశాలను ప్రారంభించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు దింసా ముత్యాలు చేసి పండగ చేసుకున్నారు. తమ గ్రామానికి పాఠశాల రావడంతో నూతన విద్యా కమిటీ చైర్మన్ మర్రి కామేశ్వరరావు, గ్రామ పెద్ద కొండ తంబాలి వెంకట్రావు, తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ మా గ్రామంలో పాఠశాల మంజూరు అయ్యి ప్రారంభం అవ్వడంతో అధికారులు అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 14, నవంబర్, 2025

తామరకండి, చినబోగిలి గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని తామరకండి, చినబోగిలగ్రామ సచివాలయాలను ఎంపీడీవో సిహెచ్. వెంకటరావు గురువారం సందర్శించారు. సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నారులకు రక్త హీనత లేకుండా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శులు, సచి వాలయ సిబ్బంది, అంగన్వాడి కార్య కర్తలు, సహా యకులు పాల్గొన్నారు.

నియంతృత్వానికి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన జార్ఖండ్ బిడ్డ భగవాన్ బిర్సా ముండా

విశాలాంధ్ర - చింతపల్లి : నియంతృత్వానికి దోపిడీకి వ్యతిరేకంగా జార?ండ్ గిరిజన బిడ్డ భగవాన్ బిర్సా ముండా పోరాడారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, బిర్సా ముండా 1875లో జార?ండ్ రాష్ట్రంలో ఉలి హాట్ గ్రామంలో జన్మించారని ఆనాడు చోటా నాగపూర్ ప్రాంతంలో ముండా రైతులు మోసకారులైన వడ్డీ వ్యాపారుల ఉచ్చులో ఇరుకున్నారని, అమాయక గిరిజనుల ను వడ్డీ వ్యాపారులు వీలు ఉన్నంత మేరకు దోపిడీ చేశారని, భారతదేశంపై బ్రిటిష్ వాడి ఆధిపత్యం ఉన్నంతకాలం ఈ దోపిడి కొనసాగుతూ వచ్చింది, పరోక్షంగా బ్రిటిష్ వారు దోపిడీదారులకు సాయం చేయడంతో ముండా గిరిజనుల్లో అగ్ర హం పెల్లు బికింది, 19వ శతాబ్దం మొదట భాగంలో చెదురు మదురుగా ఘర్షణాలు ప్రారంభమైనప్పటికీ దోపిడీదారులనే బ్రిటిష్ వారు .బలపరిచారన్నారు, ముండా లను దారుణంగా అణచివేయడానికి సహా పడ్డారు, అప్పటికే గిరిజనులలోనున్న మూడ విశ్వాసాలను గమనించిన బిర్సా రహస్యంగా సమావేశాలు ఏర్పరిచి వారిని ఉత్తే జితులను చేశారు, 1895 నాటికి అంకితభావంతో పనిచేసే 6 వేలమంది ముండా ల ను కూడగట్టారు, బ్రిటిష్ వారి రాజకీయ ఆధిపత్యాన్ని పోగొట్టాలని, వడ్డీ వ్యాపారం చేస్తున్న గిరిజన నేతరులను వెళ్లగొట్టాలని, స్వతంత్ర ముండా రాజ్యాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పథకం ప్రకారం భూస్వాముల పైన అధికారుల పైన దాడులు ప్రారంభించారు, గిరిజన నేతరులందరి పైన దాడులు జరిగాయి, రాంచీ నుంచి ఆధునిక ఆయుధాలు కలిగిన సైనిక

దళాలను బ్రిటిష్ వాళ్ళు పంపించి తిరుగుబాటును అణచివేశారు బిర్సా ను ఆయన సన్నిహిత సహస్రరుదు గాయముండాను అరెస్టు చేసిరాంచీ జైల్లో పెట్టారు, బిర్సా అనారోగ్యంతో రాంచీ జైల్లోనే మరణించాడు తిరుగుబాటును అణ సి వేసిన గిరిజనులను గిరిజనేతరులు దోపిడి చేయకుండా కొన్ని చర్యలు తీసుకున్నారు, రాంచీ జిల్లాలో నివాస స్థలాలు కేటాయించడం, సర్వే కార్యక్రమాలు చేపట్టడం అనేది బిర్సా ఉద్యమ ఫలితమేనని థేబర్ కమిషన్ పేర్కొంది, ఏ గిరిజనుల కోసం అయితే ఆనాడు బ్రిటిష్ వాళ్ళు చేస్తున్న నియంతృత్వ దోపిడి వడ్డీ వ్యాపారస్తులు అరాచకత్వాలను పోరాడి జైల్లో మరణించాడో ఆ పోరాట ఫలాలు కోసం ఇప్పుడున్న గిరిజన ఆదివాసి ఆదివాసి ప్రజానికం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఇప్పటికీ గిరిజన గ్రామాలలో వడ్డీ వ్యాపారస్తులు నీలువు దోపిడీకి గిరిజనులను గురి చేస్తున్నారని త్వరలోనే మండలాలు వారిగా ఏ ఏ ప్రాంతంలో నుంచి వచ్చి వడ్డీ వ్యాపారం చేస్తున్నారు గుట్టు విప్పుతామని గిరిజన చట్టాలు ప్రకారం గిరిజన ప్రాంతంలో వడ్డీ వ్యాపారం చేయవలసి వస్తే పంచాయితీ రాజ్ చట్టానికి లోబడి పిసా గ్రామసభ ఆమోదంతో పంచాయితీ కి ఎన్ని లక్షలు వడ్డీ వ్యాపారం చేస్తున్నారో తెలియజేయాలని, దాని ప్రకారం పంచాయతీకి పన్ను కట్టవలసి ఉంటుందని, గిరిజన చట్టాలలో ఉన్నప్పటికీ అదేమీ గుట్టు చప్పుడు కాకుండా వడ్డీ వ్యాపారస్తులు ఇష్టం వచ్చిన వడ్డీలు వేసి లక్షల్లో వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు, గిరిజన చట్టాలు హక్కులు హరిస్తున్న పరిపాలనలో ఉన్న పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు, భూమి అడవి నీళ్ల కోసం బిర్సా ముండా పోరాటం సాగిందని, అదే భూమి, అడవి, నీళ్లు, ప్రభుత్వాలు దూరం చేస్తున్నప్పుడు గిరిజనులు పోరుబాట తప్ప వేరే మార్గం లేదని 1/70 చట్టం పరిపాలిస్తున్న ప్రభుత్వాల చుట్టం గా తయారైందని, భారతదేశంలో ఉన్న అడవులను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం కుట్రను తిప్పి కొట్టాలని, హైడ్రాల్ పవర్ ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాల గిరిజనుల అటవీ భూమిని విద్యు త్తుకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో అరుకు అనంతగిరి హుకుంపేట చింతపల్లి జికేవిది కొయ్యూరు మండలాలలో ప్రైవేట్ కంపెనీలకు ధారధత్వం చేశారని వండిపడ్డారు, ఈ జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయటమే బిర్సా ముండా కు ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సాగిన నాగార్జున, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుం జయ్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆవిష్కరణతో పాటు ఆశయాలు నెరవేర్చండి : ఆదివాసీపార్టీ

విశాలాంధ్ర - సీలేరు : భగవాన్ బిర్సాముండా విగ్రహ ఆవిష్కరణతో పాటు ఆయన ఆశయాలు నెరవేర్చండని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. ఆదివాసీ పోరాట యోధుడు భగవాన్ బిర్సముండా 150 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహం పాడేరులో ఆవిష్కరణ చేయడం సంతోషకరమే, విగ్రహాన్ని ఆవిష్కరించినంత మాత్రనా బిర్సాముండా ఆశయాలు నెరవేరినట్లు కాదని, బిర్సాముండా వారసులైనా ఆదివాసీల మీద జరుగుతున్న దాడులను పాలకులు ఎందుకు ఆపలేకపోతున్నారని, మణిపూర్‌లో ఆదివాసీల మీద దాడులు జరుగుతుంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడ లేదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వేలాది ఆదివాసీ కుటుంబాలు గంగపాలు అవుతుంటే వారికి ప్యాకేజీ ఇవ్వకుండానే అక్కడ నుండి తరలించడానికి ప్రయత్నం జరుగుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తుంటే మాట్లడవలసిన పవన్ కళ్యాణ్ మాట్లాడం లేదని, శత శాతం ఉద్యోగాలు కల్పించే జిఓ నెం 3 రద్దు అయితే,దానికి ప్రత్యామ్నాయం చేయవలసిన ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లడంలేదు.ఆదివాసీలను గంగపాలు చేయడానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ల నిర్మాణం జరపతలపెడితే పవన్ కళ్యాణ్ కళ్లుండి కబోది లాగా నోరు ఉండే మూగవాడిలాగా సినిమాలో నటించినట్లు నటించడం ఎంతవరకు సమంజసమని నిలదీసారు. భగవాన్ బిర్సా ముండా తన వారసులైనా ఆదివాసీలకు అన్యాయం జరగకూడదని ఆశించారని, ఆయన ఆశయాలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు విజయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా, విఆర్ పురం మండలంలోని సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జన జాతీయ గౌరవ్ దివస్ స్టేట్ లెవెల్ గేమ్స్ మీట్ లో పలు క్రీడా విభాగాల్లో విజయం సాధించారు. సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్ మాట్లాడుతూ దర్తీ అభ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ దివస్ స్టేట్ లెవెల్ ట్రైబల్ గేమ్స్ మీట్ 2025 లో భాగంగా చింతూరులో ఈ నెల 7 వ తేదీన నిర్వహించిన డివిజన్ లెవెల్ గేమ్స్ మీట్ లో వి ఆర్ పురం మండలం, సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాల చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు మట్టం రాంప్రసాద్(వాలీ బాల్), మడివి వెంకటేష్(కబాడీ) క్రీడల్లో ప్రతిభ చూపి స్టేట్ లెవెల్ మీట్‌కి సెలెక్ట్ అయి ఈ నెల 10 నుంచి, 12 తేదీలలో విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటి రిషికొండలో లో జరిగిన స్టేట్ లెవెల్ గేమ్స్ మీట్ లో కబడ్డీ క్రీడా విభాగంలో ప్రథమ బహుమతి పొందారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్, వాలీబాల్ క్రీడా కోచ్ మోసం కన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

భగవాన్ బిర్సా ముండా ఉద్యమం గిరిజన సమాజానికి స్ఫూర్తి

విశాలాంధ్ర - చింతపల్లి : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో జన్ జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతున్న పక్షోత్సవాల సందర్భంగా స్థానిక సచివాలయంలో ఏర్పాటు చేసిన భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి కూటమి పార్టీలకు చెందిన నాయకులు, సచివాలయాల ఉద్యోగులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా 1875 నవంబర్ 15న రాంచీ జిల్లాలోని ఉలిహాటు గ్రామంలో జన్మించారన్నారు. నవంబర్ 15ను భారతదేశంలో "జనజాతీయ గౌరవ్ దివస్"గా జరుపుకుంటారన్నారు. ఇది గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జీవితానికి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. 2021లో భారత ప్రభుత్వం ఈ రోజును జనజాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించిందన్నారు. బిర్సా ముండా భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గిరిజన సమాజానికి నాయకత్వం వహించిన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, సంఘ సంస్కర్త అని ఈ సందర్భంగా ఆమె బిర్సా ముండా గిరిజన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు మాట్లాడుతూ బిర్సా ముండా తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మి హాటు, బిర్సా ముండా చిన్నతనంలో తన పిన్నమ్మ ఇంట్లో ఉంటూ గొర్రెలు మేపుకుని వచ్చే వాడని అతని తమ్ముడు, పస్నా ముండా, ఉలిహాటును వదిలి కూలిపని కోసం బీర్బంకీ వద్ద ఉన్న కురుంబ్డాలో స్థిరపడ్డారనీ, కురుంబ్డాలో, బిర్సా ముండా అన్న కొమ్టా, అక్క దస్కిర్ పుట్టారని, అక్కడి నుండి బంబాకు తరలి వెళ్ళిందనీ, అక్కడే బిర్సా ముండా అక్క చంపా, బిర్సా ముండా జన్మించారన్నారు. బ్రిటీస్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా ఆయన నామానికి (పేరుకు) అత్యంత గౌరవం ఉందన్నారు. పోరాటంలో గిరిజన సమాజానికి భగవాన్ బిర్సా ముండా ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జనసేన నాయకుడు కిముడు కృష్ణమూర్తి (పండు), టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, స్థానిక పంచాయతీ వార్డు సభ్యుడు బండారు నాయుడు, పీసా కమిటీ మండల కన్వీనర్ దూరి రామకృష్ణ, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు సుర్ల వీరేంద్ర కుమార్, కూటమి పార్టీలకు చెందిన ఇతర నాయకులు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధిత రెండు కుటుంబాల వారికి గురువారం ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గిన్నెలు దుప్పట్లు చీరలు రెండు రైస్ బ్యాగులు వితరణగా సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎన్ బాలస్వామి, ట్రస్ట్ సభ్యులు చిచ్చడి రాజేష్, ముత్యాల శ్రీనివాసరావు, మీసాల మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైద్యులు, సిబ్బంది

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం నాడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ పి. ఉషారాణి తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆసుపత్రిని సందర్శించినప్పుడు మొక్కలు నాటడం గూర్చి, పరిసరాల పరిశుభ్రత పై సూచనలు ఇవ్వడంతో వాటిని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొట్టిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

విశాలాంధ్ర - జి.మాడుగుల : జి.మాడుగుల, గెమ్మెలి ప్రథమిక ఆరోగ్య కేంద్రాలను డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తొలుత జి.మాడుగుల పీహెచ్‌సీలో సందర్శించి సిబ్బంది మూమెంట్ రికార్డులను పరిశీలించారు. విధులకు ధుమ్మ కొట్టిన ఇద్దరు సిబ్బందిక షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పదని సిబ్బందికి హెచ్చరించారు. పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పరిశీలించారు. సీతాకాలం కావడంతో వ్యాధులు ప్రబల అవకాశాలు ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గర్భిణీలకు ఆసుపత్రుల్లోనే సుఖప్రసవాలు జరిగేల సిబ్బంది కృషి చేయలన్నారు. గెమ్మెలి పీహెచ్‌సీలో తనిఖీ చేసిన ఆయన విధుల పట్ల సంతృప్తి చెందారు. రోగుల పట్ల మర్యాధపూర్వకంగా మెలగాలని అక్కడి సిబ్బంది డీఎంహెచ్‌వో సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కూనవరం : కూనవరం శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహింపబడునని లైబ్రేరియన్ గోవిందరాజులు తెలియజేశారు.14న వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదకద్రవ్యాల పై అవగాహన పుస్తక పఠన ప్రాముఖ్యత , గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ శ్రీ పాతూరి నాగభూషణం శ్రీ అయ్యన్కి వెంకటరమణయ్య వారిని స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, రచయితలు సందేశాలు 18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వకృత్వం క్విజ్ మరియు క్రీడల పోటీలు, 19న మహిళలకు వివిధ కార్యక్రమంలో పోటీలు రంగవల్లి అల్లికలు, 20న డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన సామూహిక పఠనం ,ఉయ్ లవ్ రీడింగ్ వారోత్సవములు ముగింపు వేడుకలు జరుగుతాయని మండల ప్రజలు విద్యార్థులు ఈ గ్రంథాలయ వారోత్సవాలకు విచ్చేసి గ్రంథాలయ వారోత్సవములను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

నేటి సమ్మేటివ్ పరీక్షలు వాయిదా

విశాలాంధ్ర - సీతానగరం : నేడు శుక్రవారం నాడు జరగాల్సిన ఎస్ఏబి 1పరీక్షను బాలల దినోత్సవం సందర్భంగా వాయిదా వేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు సూరిదేముడు,వెంకటరమణలు తెలిపారు. వాయిదా వేసిన పరీక్షను 1 నుండి 5వ తరగతులకు ఈనెల 17న జరుగుతుందని తెలిపారు. 6 నుండి 10వ తరగతులకు ఈనెల 20న నిర్వహించ బడుతుందన్నారు. దీనిని గమనించాలని కోరారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం శాఖా గ్రంథాలయంలో నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు గ్రంథాలయ అధికారిని జర్తా సత్యవతి తెలిపారు. ఈ నెల 20న తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని విద్యార్థులకు చిత్ర లేఖనం, వకృత్వం, డ్రాయింగ్ మొదలగు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వారోత్సవాలకు విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

జర్రిల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

విశాలాంధ్ర - జీకే విధి : మండలంలోని జర్రెల గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు సకాలంలో స్పందించి అస్వస్థతకు గురైన విద్యార్థులను జర్రెల పీహెచ్సీకి తరలించి చికిత్స అందించారు. విద్యార్థులు అందించిన సమాచారం మేరకు, పాఠశాలలో సుమారు 210 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అందులో 30 మంది అస్వస్థతకు గురయ్యారని వివరించారు. దానికి కారణం బుధవారం రాత్రి కంద దుంప వండటం జరిగిందని అందులో 30 మంది కంద దుంప లో పెరుగు కలిపి తినటం వలన అశ్వస్థత కు గురయ్యారని డాక్టర్ మజీద్ తెలిపారు. విషయం తెలుసుకున్న ఏ.టి.డబ్ల్యూ.ఓ జయనాగలక్ష్మి పాఠశాలను, ఆసుపత్రి కి వెళ్ళి వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, డిడి కి సమాచారం అందించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సకాలంలో ఉపాధ్యాయులు స్పందించటంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జన జాగృతి సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ, మ్యాక్స్ కమిటీ ప్రతినిధి తదితరులు పరామర్శించారు.

కిశోర బాలల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : పరిశుభ్రత పాటించడం, పౌష్టికాహారం తీసుకోవడంతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటూ, వ్యాదులు దరి చేరవని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు వెల్లడించారు. ఎంజెపి బిసి వెల్ఫేర్ హాస్టల్ ను వైద్య బృందంతో కలిసి గురువారం సందర్శించారు. తొలుత సిక్ రిజిస్టర్ తనిఖీ చేసి నమోదు చేసిన ఆరోగ్య సమస్యలు పరిశీలించారు. విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై ఆరా తీశారు. హిమోగ్లోబిన్ పరీక్షల రికార్డు పరిశీలించి నార్మల్, మైల్డ్, మోడరేట్, సివియర్ ఎనీమియాగా ఎంత మంది విద్యార్థులకు నిర్ధారించారో తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఏ చిన్న అనారోగ్య లక్షణాన్ని గుర్తించినా జాప్యం లేకుండా తగు చికిత్స అందించాలని హాస్టల్, వైద్య సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై రక్తహీనత ఎక్కువగా ప్రభావం చూపుతుందనీ, తప్పనిసరిగా నిర్దేశించి మోతాదులో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని సూచించారు. పోషకాహారం సక్రమంగా తీసుకోవాలని ఆహారం విషయంలో అశ్రద్ధ చూపరాదని హితవు పలికారు. కిశోర బాలికల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. ఆర్.కె.ఎస్.కెలో బాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కౌమారుల స్నేహ పూర్వక ఆరోగ్య క్లినిక్ ల (ఎ.ఎఫ్.హెచ్.సి) ద్వారా కిశోర బాలికలకు మెరుగైన వైద్య సేవలు, సూచనలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షకీల మొహమ్మద్, డెమో డి. గిరిబాబు, ఈఓ వాసుదేవరావు, సూపర్వైజర్ బి. పుష్ప, వైద్య సిబ్బంది సావిత్రి, శాంతి, హాస్టల్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఎనిమిదవ రోజుకు చేరిన కాఫీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - చింతపల్లి : 8వ రోజు సమ్మెలో భాగంగా డివిజనల్ కార్యాలయం ముందు వంట వార్పుతో నిరసన తెలియజేస్తున్న కాఫీ కార్మికులు హెల్పర్లు, గురువారం 8వ రోజున అన్ని డివిజనల్ కార్యాలయాల ముందు సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు, డిమాండ్లు పరిష్కారం చేయకుండానే ఆమోదించినట్టు అగ్రిమెంట్ కుదర్చుకున్నట్టు డివిజనల్ మేనేజర్లు ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు సంస్థ రక్షణ కోసం కార్మికుల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తుంటే యాజమాన్యం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్యాన్ని మండిపడ్డారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మోరి వెంకటగిరి, వెంకటేష్, కనకవల్లి, బాలకృష్ణ, నాగేశ్వరరావు, బలరాం, మరి యు కాఫీకార్మికులు హాజరయ్యారు.

ఐక్యతా మార్చ్‌కు ముందస్తు ఏర్పాట్ల కొరకు సమీక్షా సమావేశం

పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మై భరత్ (యూత్ వెల్ఫేర్) ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించబోయే ఐక్యతా మార్చ్ కు ముందస్తు ఏర్పాట్లపై పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి ఆధ్వర్యంలో తన ఛాంబర్ లో గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతను చాటి చెప్పడానికి ఐక్యతా మార్చ్ కార్యక్రమాన్ని నగరంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్దార్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీకని, ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే ఐక్యతా మార్చ్ యువతలో దేశభక్తి, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐక్యతా మార్చ్ నిర్వహించడానికి రూట్ మ్యాప్ ని పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతమయ్యేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్, జిల్లా క్రీడా ప్రాధికారిత అధికారి వాసుదేవరావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్ కుమార్, డిఐఇవిఓ, యూత్ వెల్ఫేర్ అధికారి ప్రేమ్ భరత్, పార్వతీపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, మెప్మా అధికారి, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్.సి.సి కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడ పోటీల్లో జి.మాడుగుల ఆశ్రమ విద్యార్థి సత్తా

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బోయ్స్-1 లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగి రాజేశ్ శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడ పోటీల్లో అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, కాగా డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానాలు సాధించి జాతీయ స్థాయి క్రీడ పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలరాజు తెలిపారు. ఉత్తమ స్థానాల్లో కనబరిచి జాతీయ క్రీడల్లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొనున్న విద్యార్థికి ఏటీడబ్ల్యూవో వి.శిరిషా, పీడీ, పీఈటీ తోపాటు ఉపాధ్యయ సిబ్బంది అభినందించారు.

72వ అఖిల భారత సహకార వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం : సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని నవంబర్ 14 నుండి 20 వరకూ నిర్వహించనున్నట్టు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో 72వ అఖిల భారత సహకార వారోత్స వాల గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా, రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ డీఎస్ఓ, డిసిఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులుగా బొల్లా పుల్లయ్య ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - ఎటపాక : గురువారం రంపచోడవరంలో జరిగిన పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ సమక్షంలో ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా బొల్లా పుల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకి పలువురు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముప్పా శ్రీను, వల్లభనేని చందు పలువురు పాల్గొన్నారు.

ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - అనంతగిరి : జిల్లా పంచాయతీ అధికారి చంద్ర శేఖర్ మరియు డివిజనల్ పంచాయితీ అధికారి కుమారు అనంతగిరి మండలం ఎగువ శోభ గ్రామ పంచాయతీ మరియు అనంతగిరి గ్రామ పంచాయతీ లో పర్యటించి పారిశుధ్య పనులు పై ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారి మాట్లాడుతూ పంచాయితీ సర్పంచ్లు, వార్డ్ సభ్యులు కార్యదర్శులు మరియు పారిశుధ్య కార్మికులకి అందరు కూడా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సాధన కొరకు కృషి చేయాలని సూచించారు ప్రజలు అందరు కూడా వ్యక్తి గత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మార్పు చెందుటకు ప్రజలు అందరు కూడా తోడ్పాటు అందించాలి అన్నారు ప్రజలు భాగస్వామ్యం లేకుండా ఈ కార్యక్రమం విజయవంతం కాలేదు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ గురించి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. పంచాయితీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులు మరియు సచివాలయం సిబ్బంది కూడా విధిగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేయాలని సూచించారు. విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పారిశుధ్య పనులు పై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడం కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బందిదే పూర్తి బాధ్యత అన్నారు. పన్ను వసూలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వసూలు చేయుటలో కార్యదర్శులు చొరవ తీసుకుని ఈ నెల చివరి నాటీ కి అన్ని గ్రామ పంచాయతీ లో 100% పన్ను వసూలు చేసి మన జిల్లాను ఇంటి పన్ను వసూలులో ముందు వరసలో నిలపాలని చెప్పారు ప్రజలు అందరు కూడా ఇంటి పన్ను ను ఆన్లైన్ విధానంలో మీ స్వంత ఫోన్ ద్వారానే చెల్లించే వెసులు బాటు ప్రభుత్వం కలిపించింది దీని ప్రధాన ఉద్దేశం పన్ను వసూలు లో పారదర్శకత జవాబుదారీతనం తీసుకురావడమే అన్నారు. అనంతరం ఇంటింటి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలని సూచించారు ఇవి అన్ని కూడా యాప్ లో నమోదు చేయాలి అన్నారు. ఈ పై అంశాలపై పంచాయితీ కార్యదర్శులు మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి, అనంతగిరి మండల డిప్యూటీ ఎంపిడిఓ హాజరు కావడం జరిగింది.

రెజ్లింగ్ పోటీల్లో కొయ్యూరు గురుకుల కళాశాలకు పథకాల పంట

ప్రిన్సిపాల్ లక్ష్మణుడు, సిబ్బంది అభినందనలు

విశాలాంధ్ర - కొయ్యూరు : ఏపిటిడబ్ల్యూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి నందు నిర్వహించిన రెజ్లింగ్ విభాగంలో (కుస్తీ) రాష్ట్ర స్థాయిలో విజయవాడ జడ్పిహెచ్ స్కూల్ లో నిర్వహించిన రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో కొయ్యూరు ఏపిటిడబ్ల్యూ అర్. జూనియర్ కాలేజి కు బంగారు, రజిత పథకాల లభించినట్టు ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మణుడు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 28 న విజయవాడలో జరిపిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తమ కళాశాల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వీటిలో రెజ్లింగ్ అండఆర్ -19లో ,అండర్ -17, లలో జరిగిన పోటీల్లో కళాశాల నుంచి సిహెచ్ కార్తీక్, జి.దుర్గాప్రసాద్‌లకు బంగారు, రజిత పథకాలు లభించినట్టు ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ సందర్భంగా తమ కళాశాల నుంచి హాజరైన ఇద్దరు విద్యార్థులకు బంగారు, రజిత పథకాలు పొందటం పట్ల కళాశాల తరుపు నుండీ ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.అచ్చన్న, పిడి ఉదయ్, మరియూ సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.